నమస్తే తెలంగాణ

తప్పుడు కథనాలకు చెక్పెట్టొచ్చు!

శనివారం నిర్వహించిన వర్క్షాప్లో పాల్గొన్న ప్రతినిధులను సత్కరిస్తున్న సైబర్ క్రైం డీసీపీ రితిరాజ్

• డిజిటల్ టెక్నాలజీపై అవగాహన ఉంటే

ఫేక్ న్యూస్ నియంత్రణ సాధ్యమే

• వన్ డే వర్క్షప్ టెక్ నిపుణులు

హైదరాబాద్ సిటీబ్యూరో, మే 13 (నమస్తే తెలంగాణ):

సోషల్ మీడియాలో మరీ విశృంఖలరీతిలో వ్యాప్తిచెందే తప్పుడు కథనాలు, సమాచారం, రెచ్చగొట్టే వార్తలను నిలువరించలేమా? డిజిటల్ మీడియాలో వచ్చే సమాచార మూలాలను పసిగట్టలేమా? జనాలను తప్పుదోవ పట్టించే వార్తల సృష్టికర్తలను చట్టాలేవి చేయలేవా? అంటే.. డిజిటల్ మీడియాపై కనీస పరిజ్ఞానం ఉంటే సాధ్యమేనని అంటున్నారు టెక్ నిపుణులు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో సైబరాబాద్ పోలీస్, ఎండ్ నౌ ఫౌండేషన్, ఎస్సీఎస్సీ, టీపీఎస్సీసీ సంస్థల ఆధ్వర్యంలో శనివారం 'ఆధునిక యుగంలో డిజిటల్ మీడియా ప్రభావం' అనే అంశంపై ఒక్కరోజు వర్క్షప్ నిర్వహించారు. డిజిటల్ మీడియాలో తప్పుడు వార్తలను గుర్తించేందుకు టెక్నలాజికల్

snopes

ఫ్యాక్ట్ చెకింగ్ వెబ్ సైట్స్

full fact

• factly

NewsGuard

• factcheck.org

politifact

టూల్స్ ఉన్నాయని ఎండ్ నౌ ఫౌండేషన్ సీఈవో అనిల్ రాచమల్ల, ఫ్యాక్ట్ సంస్థ ఫౌండర్ రాకేశ్ దుబ్బుడు తెలిపారు. తప్పుడు సమాచారాన్ని గుర్తించేందుకు పీఏఆర్ఎస్ఐ విధానం ఎంతగానో తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఫ్యాక్ట్ చెక్, రివర్స్ ఇమేజ్, వీడియో అనాలసిస్, వెబ్ ఆర్కైవ్స్వంటి టెక్నాలజీ టూల్స్ ద్వారా వాస్తవాలను క్రాస్ చెక్ చేసుకోవచ్చని చెప్పారు.

ప్రజాస్వామ్య దేశంలో పౌరులు స్వేచ్ఛా హక్కు కలిగి ఉన్నప్ప
టికీ.. కొన్ని పరిమితులు ఉన్నాయని సుప్రీంకోర్టు అడ్వొకేట్,
సైబర్ లా నిపుణుడు సాయితేజ కాపేటి తెలిపారు. సిటిజన్
జర్నలిస్టులు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు బాధ్యతాయు
తంగా వ్యవహరించాలని సూచించారు.

ఆన్లైన్ ఆర్కివ్స్ :

(https://archive.org/web)

పీఐఎంఈవైఈ:

(https://pimeyes.com/en)

ఓపెన్ గవర్నమెంట్ డాటా :

(https://data.gov.in/)

ఇన్విడ్:

టెక్నాలజీ టూల్స్ ఇవే...

ఉపయోగం

సంస్థ లేదా వ్యవస్థ పుట్టుక స్వరూపాలను తెలుసుకోవచ్చు

సోషల్ మీడియాలో వచ్చే ఫొటోలకు వాస్తవికత తెలుసుకోవచ్చు

ప్రభుత్వ పథకాలు, నిర్ణయాలపై తప్పుడు కథనాలను గుర్తించవచ్చు

(https://www.invid-project.eu/) సోషల్ మీడియాలో వచ్చే వీడియోల వాస్తవికతను తెలుసుకోవచ్చు

ఎగ్జిఫ్ వ్యూవర్:

(www.pic2map.com)

ఎస్ఎంఎస్ హెడ్డర్:

ఆన్లైన్లో కనిపించే ఫొటో వివరాలు, లొకేషన్ తెలుసుకోవచ్చు.

మెసేజ్రూపంలో వచ్చే ఫేక్ సమాచారాన్ని పట్టుకోవచ్చు

ఫిషింగ్ ఈమెయిల్స్ గుట్టు తెలుసుకోవచ్చు

(https://smsheader.trai.gov.in/)

ఈజ్ ఇట్ ఫిషింగ్ :

(https://isitphishing.org/)

ఈమెయిల్ హెడ్డర్ అనలైజర్:

(https://mxtoolbox.com/EmailHeaders.aspx)

కంపెనీ మాస్టర్ డాటా:

ఈ మెయిల్కు సైబర్ నేరగాళ్లు పంపించే లక్కీ డ్రా, జాబ్ ఆఫర్ లెటర్లను గుర్తించవచ్చు

కంపెనీల వివరాలు తెలుసుకొని ఫేక్ కంపెనీల బారినపడకుండా గుర్తించవచ్చు.

(http://www.mca.gov.in/mcafoportal/viewCompanyMasterData.do)

ఫేస్బుక్ థర్డ్ పార్టీ ఫ్యాక్టచెకింగ్ ప్రోగ్రాం

ట్విట్టర్ బర్డ్ వాచ్ (twitter Birdwatch)

యూట్యూబ్ ఫ్యాక్ట్ చెక్ టూల్స్

ఫేస్బుక్లో కనిపించే పోస్టుల్లో నిజమెంతనేది తెలుసుకోవచ్చు

ట్వీట్లలోని వివరాలను గుర్తించవచ్చు

(Youtube Fact check Information Panels)

ఓఎస్ఐఎన్టీ ఫ్రేం వర్క్ (OSINT Framework)

14/05/2023 Hyderabad Main Pg 02

పబ్లిక్ డొమైన్లో ఉన్న సమాచారాన్ని తెలుసుకోవచ్చు.



నమస్తే తెలంగాణ

# తప్పుడు కథనాలకు చెక్‌పెట్టొచ్చు!

శనివారం నిర్వహించిన వర్క్‌షాప్‌లో పాల్గొన్న ప్రతినిధులను సత్కరిస్తున్న సైబర్ క్రైం డీసీపీ రితిరాజ్

- డిజిటల్ టెక్నాలజీపై అవగాహన ఉంటే ఫేక్ న్యూస్ నియంత్రణ సాధ్యమే
- వన్ డే వర్క్‌షాప్‌లో టెక్ నిపుణులు

హైదరాబాద్ సిటీబ్యూరో, మే 13 (నమస్తే తెలంగాణ): సోషల్ మీడియాలో మరీ విశృంఖలరీతిలో వ్యాప్తిచెందే తప్పుడు కథనాలు, సమాచారం, రెచ్చగొట్టే వార్తలను నిలువరించలేమా? డిజిటల్ మీడియాలో వచ్చే సమాచార మూలాలను పసిగట్టలేమా? జనాలను తప్పుదోవ పట్టించే వార్తల సృష్టికర్తలను చట్టాలేవి చేయలేవా? అంటే.. డిజిటల్ మీడియాపై కనీస పరిజ్ఞానం ఉంటే సాధ్యమేనని అంటున్నారు టెక్ నిపుణులు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో సైబరాబాద్ పోలీస్, ఎండ్ నౌ ఫౌండేషన్, ఎస్‌సీఎస్‌సీ, టీపీఎస్‌సీసీ సంస్థల ఆధ్వర్యంలో శనివారం 'ఆధునిక యుగంలో డిజిటల్ మీడియా ప్రభావం' అనే అంశంపై ఒక్కరోజు వర్క్‌షాప్ నిర్వహించారు. డిజిటల్ మీడియాలో తప్పుడు వార్తలను గుర్తించేందుకు టెక్నలాజికల్ టూల్స్ ఉన్నాయని ఎండ్ నౌ ఫౌండేషన్ సీఈవో అనిల్ రాచమల్ల, ఫ్యాక్ట్‌లీ సంస్థ ఫౌండర్ రాకేశ్ దుబ్బుడు తెలిపారు. తప్పుడు సమాచారాన్ని గుర్తించేందుకు పీఏఆర్ఐ విధానం ఎంతగానో తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఫ్యాక్ట్ చెక్, రివర్స్ ఇమేజ్, వీడియో అనాలసిస్, వెబ్ ఆర్కైవ్స్‌వంటి టెక్నాలజీ టూల్స్ ద్వారా వాస్తవాలను క్రాస్ చెక్ చేసుకోవచ్చని చెప్పారు. ప్రజాస్వామ్య దేశంలో పౌరులు స్వేచ్ఛా హక్కు కలిగి ఉన్నప్పటికీ.. కొన్ని పరిమితులు ఉన్నాయని సుప్రీంకోర్టు అడ్వొకేట్, సైబర్ లా నిపుణుడు సాయితేజ కావేటి తెలిపారు. సిటిజన్ జర్నలిస్టులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

### ఫ్యాక్ట్ చెకింగ్ వెబ్ సైట్స్

- snopes
- factcheck.org
- politifact
- full fact
- factly
- NewsGuard

### టెక్నాలజీ టూల్స్ ఇవే...

| టూల్ | ఉపయోగం |
|---|---|
| ఆన్‌లైన్ ఆర్కివ్స్ : (https://archive.org/web) | సంస్థ లేదా వ్యవస్థ పుట్టుక స్వరూపాలను తెలుసుకోవచ్చు |
| పీఐఎంఈవైఈ: (https://pimeyes.com/en) | సోషల్ మీడియాలో వచ్చే ఫొటోలకు వాస్తవికత తెలుసుకోవచ్చు |
| ఓపెన్ గవర్నమెంట్ డాటా: (https://data.gov.in/) | ప్రభుత్వ పథకాలు, నిర్ణయాలపై తప్పుడు కథనాలను గుర్తించవచ్చు |
| ఇన్‌విడ్: (https://www.invid-project.eu/) | సోషల్ మీడియాలో వచ్చే వీడియోల వాస్తవికతను తెలుసుకోవచ్చు |
| ఎగ్జిఫ్ వ్యూవర్: (www.pic2map.com) | ఆన్‌లైన్‌లో కనిపించే ఫొటో వివరాలు, లొకేషన్ తెలుసుకోవచ్చు |
| ఎస్ఎంఎస్ హెడ్డర్: (https://smsheader.trai.gov.in/) | మెసేజ్‌రూపంలో వచ్చే ఫేక్ సమాచారాన్ని పట్టుకోవచ్చు |
| ఈజ్ ఇట్ ఫిషింగ్: (https://isitphishing.org/) | ఫిషింగ్ ఈమెయిల్స్ గుట్టు తెలుసుకోవచ్చు |
| ఈమెయిల్ హెడ్డర్ అనలైజర్: (https://mxtoolbox.com/EmailHeaders.aspx) | ఈ మెయిల్‌కు సైబర్ నేరగాళ్లు పంపించే లక్కీ డ్రా, జాబ్ ఆఫర్ లెటర్లను గుర్తించవచ్చు |
| కంపెనీ మాస్టర్ డాటా: (http://www.mca.gov.in/mcafoportal/viewCompanyMasterData.do) | కంపెనీల వివరాలు తెలుసుకొని ఫేక్ కంపెనీల బారినపడకుండా గుర్తించవచ్చు. |
| ఫేస్‌బుక్ థర్డ్ పార్టీ ఫ్యాక్ట్‌చెకింగ్ ప్రోగ్రాం | ఫేస్‌బుక్‌లో కనిపించే పోస్టుల్లో నిజమెంతనేది తెలుసుకోవచ్చు |
| ట్విట్టర్ బర్డ్ వాచ్ (twitter Birdwatch) | ట్వీట్లలోని వివరాలను గుర్తించవచ్చు |
| యూట్యూబ్ ఫ్యాక్ట్ చెక్ టూల్స్ | (Youtube Fact check Information Panels) |
| ఓఎస్ఐఎన్‌టీ ఫ్రేం వర్క్ (OSINT Framework) | పబ్లిక్ డొమైన్‌లో ఉన్న సమాచారాన్ని తెలుసుకోవచ్చు. |